# శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## కేసముద్రం ఏఎంసీ కమిటీ చైర్మన్ హరీశ్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు

ఇనుగుర్తి, నవంబర్ 16: మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మానుకోటను బంగారు కోట చేశారని, ప్రజలు మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు చిన్ననాగారంలో బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ, సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మానుకోట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మన ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు వలస పక్షులవలే గ్రామాలకు వచ్చి అమలుకు సాధ్యం కానీ హామీలిచ్చే కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందని కుటుంబం లేదని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గాయపు జయపాల్ రెడ్డి, దార్ల రామ్మూర్తి, గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, మద్దెల సుధాకర్, సీనియర్ నాయకులు వడపెల్లి కొండయ్య, బైరు భద్రయ్య, భుక్యా బాలాజీ, నవనందుల శ్రీను, పప్పుల వెంకన్న, చెడుపాక యాకూబ్, ప్రగతి వెంకన్న, కముటం నాగేందర్ పాల్గొన్నారు.



ఇనుగుర్తి: చిన్ననాగారంలో కరపత్రాలు చూపుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

***బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధిని స్వాగతిద్దాం***

నెల్లికుదురు: మానుకోట అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను గెలిపించి అభివృద్ధిని స్వాగతిద్దామని పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇనుగుర్తి: యువకుడిని ఓటు అభ్యర్థిస్తున్న హరీశ్‌నాయక్

***రైతు ప్రభుత్వానికి అండగా నిలుద్దాం***

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలుద్దామని, మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మరో సారి గెలిపించాలని నాయకులు గురువారం కల్వల గ్రామంలో ఎన్నికల ప్రచారం న్విహించారు. మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాద్రి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రం కల్పించని విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పంట ఉత్పత్తులకు మద్దతు ధర ఇచ్చిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా, సాగు నీరు, పంటల పెట్టుబడికి ఆర్థిక సాయం చేయడంలో రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. మరోసారి సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మోడెం రవీందర్‌గౌడ్, శింగంశెట్టి చంటి, ఏదునూరి శ్రీనివాస్, కుదరుపాక ఉపేందర్, మార్గం యాదగిరి, మూరగుండ్ల గాలయ్య, ఏదునూరి నరేశ్, యాకన్న పాల్గొన్నారు.

***కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాలకు లబ్ధి***

మహబూబాబాద్ రూరల్: సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి జరుగుతున్నదని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు సుధగాని మురళి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో నిరుపేదల సమస్యలను పట్టించుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



నెల్లికుదురు: నైనాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రమేశ్, నాయకులు



మహబూబాబాద్ రూరల్: ఈదులపూసపల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



కేసముద్రం: కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సూర్యనారాయణ

## ఓటుతో మంచి నాయకుడిని ఎన్నుకోవాలి

ఇనుగుర్తి, నవంబర్16: 'ఓటు వజ్రాయుధం వంటిది.. మంచి వ్యక్తిని నాయకుడిగా ఎన్నుకుంటే సమాజం బాగుంటుంది' అని ఇనుగుర్తి తహసీల్దార్ తోట సూర్యనారాయణ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని బాలికల గురుకుల కళాశాలలో తహసీల్దార్ ఆధ్వర్యంలో యువతకు ఓటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా మంచి సమాజాన్ని నిర్మించే వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఓటరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్‌రావు, ఏపీఎం రజీర్, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భాగ్యం, కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఎల్‌కేపీ సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లికుదురు, నవంబర్ 16: నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ సెంట్రల్ స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 8వ తరగతికి చెందిన 16 మంది విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్, పెన్స్, పెన్సిళ్లు, నోట్‌బుక్స్ అందించినట్లు ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటీలో చదివిన విద్యార్థులతో ఎన్ఎంఎంఎస్ సెంట్రల్ స్కాలర్‌షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూడవత్ మోహన్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నేషనల్ మేనేజర జాటోత్ నరేశ్ ప్రకటించినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఫౌండేషన్ బాధ్యులు, దాతలు నరేశ్, స్రవంతి, కోమల్, విశ్వరత్ మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు

కేసముద్రం, నవంబర్ 16: మండల కేంద్రంలోని ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఈ నెల 17 నుంచి డిసెంబర్ 27 వరకు మండల పూజా మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. మహాగణపతి హోమం అనంతరం శబరిమల తరహాలో కుడిఎట్టం ధ్వజారోహనం ఉంటుందన్నారు. మాలధారులకు 14ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది అయ్యప్ప మాలధారులకు అన్నదానం ప్రారంభించారు. మొదటి రోజు మాజీ మార్కెట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మర్రి నారాయణరావు దంపతులు, రుద్ర శ్రీకాంత దంపతులు అన్నదాన దాతలుగా ఉన్నారు.

## 'గంగదేవిపల్లి అభివృద్ధి భేష్'



గంగదేవిపల్లిని సందర్శించిన ప్రతినిధుల బృందం

గీసుగొండ, నవంబర్ 16 : జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని గురువారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, టర్కీ దేశాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ట్రైనింగ్ సెంటర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి గురించి శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికకి వివరించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో గంగదేవిపల్లి అభివృద్ధి సాధించిందన్నారు. గ్రామాభివృద్ధిలో బాలవికాస సంస్థ భాగస్వామ్యం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.పది కోట్లు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసిందని వివరించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ సరోజన పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే మానుకోట అభివృద్ధి

## ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్

మహబూబాబాద్, నవంబర్16: సీఎం కేసీఆర్ పాలనలోనే మానుకోట అభివృద్ధి చెందిందని, మహబూబాబాద్ రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్ అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 2, 3, 11, 12 వార్డుల్లో వారు ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత మానుకోటకు శంకర్‌నాయక్ ఎమ్మెల్యేగా ఇక్కడి ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఇంజినీరింగ్, హార్టికల్చర్ డిగ్రీ కాలేజీ, మెడికల్ అండ్ నర్సింగ్ కాలేజీలను తీసుకొచ్చి నిరుపేదల విద్యార్థులకు ఉన్నత విద్యనందించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ శంకర్‌నాయక్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, డోలి లింగుబాబు, వార్డు కౌన్సిలర్లు బాలూనాయక్, బండి ఇందిరా వెంకన, అంబాల జ్యోత్స్నా శివకుమార్, ఇన్‌చార్జిలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మెల్యే సతీమణి

## వాట్సాప్ గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులు పెడితే చర్యలు

ఇనుగుర్తి, నవంబర్16: వాట్సాప్ గ్రూపుల్లో వివాదాస్పద పోస్టులు పెడితే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై కోగిల తిరుపతి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టులు పెట్టడం వల్ల గ్రామాల్లో వివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎవరూ ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన పోస్టులను వాట్సాప్ గ్రూపుల్లో పెట్టవద్దని, ముఖ్యంగా యువత ఇలాంటి పోస్టులు పెట్టి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## రూ.6లక్షల నగదు పట్టివేత

కేసముద్రం, నవంబర్ 16: మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.6లక్షల నగదును గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. కేసముద్రానికి చెందిన చిదురాల వసంతరావు రూ.3 లక్షలు, సట్ల శ్రీనివాస్ రూ.3 లక్షలను ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తుండగా నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.